**3వ పాఠం** **అక్టోబరు 9-15**

# నిత్య నిబంధన

**సబ్బాతు మధ్యాహ్నము** **అక్టోబరు 9**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 12:1-3; రోమా 4:1-5; నిర్గమ 2:24; ద్వితియో 5:1-21; 26:16-19; 8:5; మత్తయి 28:10.**

**కంఠతవచనం : "నేను నీకును, నీ తరువాత నీ సంతానమునకును దేవుడనై యుండునట్లు, నాకును నీకును, నీ తరువాత వారి తరములలో నీ సంతతికి మధ్య నా నిబంధనను నిత్యనిబంధనగా స్థిరపరచెదను" (ఆది 17:7).**

"అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు భూనివాసులకు అనగా ప్రతి జనమునకును, ప్రతి వంశమునకును, ఆయా భాషలు మాటలాడు వారికిని ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసుకొని ఆకాశ మధ్యమున ఎగురుచుండెను" (ప్రకటన 14:6) గమనించండి. నిత్య సువార్తను క్రీస్తు యేసునందు "అనాది కాలమందే" (తీతు 1:2) మనకు వాగ్దానము చేయబడెను.

అందుచేతనే ఇతర సమయాలలో కూడా నిత్యనిబంధనను గూర్చి బైబిలు మాట్లాడుటలో (ఆది 17:7; యెష 24:5; యెహెజ్కే 16:60; హెబ్రీ 13:20) ఆశ్చర్యములేదు. "ఎందుచేతనంటే సువార్త యొక్క సారాంశము దానియొక్క నిత్యత్వములోను మరియు నిత్యత్వము యొక్క సారము సువార్తలోను వున్నది. మనము సంపాదించుకొనలేని మరియు మనకు అర్హత లేని రక్షణను దేవుడు తన కృప మరియు ప్రేమ చొప్పున అనుగ్రహించుచున్నందున దానికి ప్రత్యుత్తరముగ మనము ఆయనను "మన పూర్ణ హృదయముతోను, మన పూర్ణాత్మతోను, మన పూర్ణ వివేకముతోను, మన పూర్ణబలముతోను, మన దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను" (మార్కు 12:30). మనము ఆయన ఆజ్ఞలకు విధేయత చూపించుట ద్వారా ఆయన యెడల మనకున్న ప్రేమ బయలుపర్చుచున్నాము లేక స్పష్టపరచుచున్నాము. "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" (1యోహాను 5:3).

ద్వితియోపదేశ కాండములో పేర్కొనబడిన నిబంధన మరియు దానికి సంబంధించిన విషయాలను గూర్చి ఈ వారము మనము అధ్యయనము చేయబోవుచున్నాము.

– అక్టోబరు 16, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడవలెను.

ఆదివారం అక్టోబరు 10

## నిబంధన మరియు సువార్త

బైబిలంతటిలోను నిబంధన మరియు సువార్త అనే ఈ రెండు విషయాలు జతగా కనిపిస్తాయి. ఇశ్రాయేలు దేశము ఏర్పడక పూర్వమే నిబంధన అనే భావము ఏర్పడియున్నను (ఉదా:నోవహు యొక్క నిబంధన) మరియు నిబంధన అనే వాగ్దానము చేయబడినను అది దేవుడు తన ప్రజలతో కలిసి పనిచేసిన సందర్భాలలో ఇశ్రాయేలు యొక్క పితరులకును మరియు తండ్రులకును తెలియపర్చడమైనది.

ఆరంభము నుండి కూడా విశ్వాసము వలననే రక్షణ కలుగుననే సువార్త యొక్క భావము నిబంధనకు మూలాధారమైయున్నది.

**ఆది 12:1-3; ఆది 15:5-18 మరియు రోమా 4:1-5 చదువుడి. అబ్రామునకు చేసిన నిబంధన వాగ్దానమేమిటి? ఆ నిబంధన వాగ్దానములో సువార్త ఏవిధముగా బహిరంగము చేయబడెను?**

అబ్రహాము దేవునిని నమ్మెను. దేవుడు ఆయనకు చేసిన వాగ్దానములను నమ్మెను. అందుచేత అతడు దేవుని యెదుట నీతిమంతుడుగా ఎంచబడెను. ఆవిధముగా పరిగణింపబడడము ఏదో చౌకబారు కృప వలన కాదు. అది 22లో పేర్కొనబడినది. అతడు దేవునియెడల కనుపర్చిన విశ్వాసమును బట్టి అది అతనికి నీతిగా ఎంచబడెను (రోమా 4:5). అందువలననే అనేక శతాబ్దముల తరువాత పౌలు అబ్రహామును ఒక మాదిరిగా తీసుకొని దేవుడు అతనితో చేసిన నిబంధన వాగ్దానములను బట్టి అతడు ఏవిధముగా జీవించాడో అనే విషయాన్ని వివరించుచున్నాడు.

ఈ ప్రధానమైన విషయమే బైబిలంతటిలో ప్రతిధ్వనించుచున్నది. అదే విషయాన్ని పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో కూడా పేర్కొనియున్నాడు. గలతీ 3:6లో ఆది 15:6లో అబ్రహాము యొక్క విశ్వాసమును గూర్చి చెప్పబడిన మాటలను అనగా "అతడు యెహోవాను నమ్మెను. ఆయన అది అతనికి నీతిగా ఎంచెను" అనే విషయాన్ని పునరుచ్ఛరించెను. అబ్రహాము యొక్క సంతానము ద్వారా అన్ని దేశములవారు "అబ్రహాముతో కూడా ఆశీర్వదింపబడుదురు" (గలతీ 3:9). యూదులకు మరియు అన్యజనులకు నిబంధన వాగ్దానములు చేయబడెను. "కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రహాముతో కూడ ఆశీర్వదింపబడుదురు" (గలతీ 3:7) క్రియల మూలమున కాకుండా విశ్వాసమును బట్టే నీతిమంతులుగా ఎంచబడుదురు. అయితే వారికి చేయబడిన నిబంధనను బట్టి వారు ధర్మశాస్త్రమునకు విధేయత చూపిస్తారు.

యిర్మీయా కూడా నూతన నిబంధనను గూర్చి మాట్లాడుతూ ధర్మశాస్త్రమును గూర్చి

వివరించుచున్నాడు. "ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలు వారితోను, యూదా వారితోను చేయబోవు నిబంధన యిదే వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను. వారి హృదయము మీద దాని వ్రాసెదను. యెహోవా వాక్కు ఇదే. (యిర్మియా 31:33). ఈ వాక్యములో వాడబడిన భాష లేవీకాండములో కూడా వాడబడెను. (లేవీ 26:12). "నేను మీ మధ్య నడిచెదను. మీకు దేవుడనైయుందును. మీరు నాకు ప్రజలైయుందురు".

**ప్రకటన 14లో ఈ లోకమునకు దేవుని యొక్క కడవరి హెచ్చరికయైన త్రిదూత వర్తమానములు ఏవిధముగా ధర్మశాస్త్రము మరియు సువార్త నిబంధనలో కలిసి యున్నవనే విషయాన్ని నిరూపించుచున్నవి?**

సోమవారం అక్టోబరు 11

## నిబంధన మరియు ఇశ్రాయేలు

**"నీవు వారి దేశమునకు వచ్చి దాని స్వాధీనపరచుకొనుటకు నీ నీతియైనను నీ హృదయ యథార్థతయైనను హేతువు కాదు. ఈ జనముల చెడుతనమును బట్టియే యెహోవా నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణము చేసిన మాటను స్థాపించుటకై నీ దేవుడైన యెహోవా వారిని నీ యెదుట నుండి వెళ్ళగొట్టుచున్నాడు" (ద్వితియో 9:5 మరియు ద్వితి 9:27ను చూడుడి) ఈ వాక్యములు యథార్థమైనవని ఏవిధముగా చూపించబడినవి?**

ఇక్కడ కూడా కృపానిబంధన కనిపిస్తుంది. వారు నిత్యము పొరపాట్లు చేయుచున్నను దేవుడు వారికొరకు ఒక ప్రణాళికబద్ధముగా పని చేసెను. (నేడు కూడా సువార్త ఆవిధముగానే పనిచేయుచున్నది) దేవుని యొక్క కృపను గూర్చి తండ్రులకు ఆయన చేసిన వాగ్దానమును బట్టి వారి భావితరములవారు ఆశీర్వదింపబడిరి.

మోషే తన ప్రజలకు సంబంధించిన విషయాలను దేవునితో మాట్లాడేటపుడు పితరులకు దేవుడిచ్చిన నిబంధన వాగ్దానములను దృష్టిలో పెట్టుకొని సమస్యలను పరిష్కరించేవాడు.

**నిర్గమ 2:24; నిర్గమ 6:8 మరియు లేవి 26:42 చదువుడి. నిబంధన వాగ్దానములు ఏవిధముగా పనిచేయుననే విషయాన్ని వివరించుటకు ఈ వాక్యములు ఎట్లు సహాయపడును?**

దేవుని యొక్క కృపకు ఒక గొప్ప గురుతుగా నిలిచిన ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి చేసిన ప్రయాణమంతటిలోను దేవుడు వారి తండ్రులకు చేసిన నిబంధన యొక్క నెరవేర్పునకు సంబంధించినదై యున్నది. నిబంధన యొక్క ఫలములను అనుభవించే వారు అప్పటికి పుట్టకపోయినను, వారి పక్షమున వాగ్దానములు చేయబడెను. ఆవిధముగా వారిలో ఎటువంటి యోగ్యత లేకపోయినను ఐగుప్తు నుండి ప్రయాణము మొదలు పెట్టినప్పటి నుండి

అనేకమైన అద్భుత కార్యముల ద్వారా విమోచనమునకు సంబంధించిన వాగ్దానములను వారు పొందియున్నారు.

అంతటితో అవి ఆగిపోలేదు. వారు ఐగుప్తు నుండి ఎక్కడకు వెళ్ళారు? అవును. సీనాయి ప్రాంతమునకు వెళ్ళారు. అక్కడ వారికి వాగ్దానము చేయబడిన నిబంధన అధికారికముగా స్థిరపర్చబడెను. (నిర్గమ 20 చూడుడి) ఆవిధముగా స్థిరపర్చబడిన నిబంధనలో ఉన్న సువార్త మరియు పది ఆజ్ఞలతో కూడిన ధర్మశాస్త్రమునకు విధేయత చూపించుట ద్వారా దేవునితో వారికున్న రక్షణ బాంధవ్యమును తెలియజేయవలసియున్నారు. అందుచేతనే సీనాయి యొద్ద ధృవీకరించబడిన నిబంధనకు విధేయత చూపించవలసియున్నదని ఇశ్రాయేలీయులకు ద్వితియోపదేశకాండములో అనేకమార్లు గుర్తు చేయడం జరిగింది.

**కృప ద్వారా రక్షింపబడనైయున్న మనకు నేడు మన జీవితములో దేవునియొక్క ధర్మశాస్త్రమునకు (పది ఆజ్ఞలకు) ఉన్న ప్రాధాన్యత ఏమైయున్నది? దేవునితో మనకు ఉండవలసిన అనుభవమునకు ఎందువలన ధర్మశాస్త్రము అతి ప్రధానమైనది?**

### మంగళవారం ఆగస్టు 12

## నిబంధన గ్రంథము

హెబ్రీ భాషలో "బెరిట్" అని పిలువబడే నిబంధన దేవుడు తన ప్రజలతో కలిగియున్న బాంధవ్యమును గూర్చి వివరించుచున్నది. నిబంధన అనే ఈ మాటలు బైబిలంతటిలోను కన్పించుచున్నను, తరచుగా ఈ మాట ద్వితియోపదేశకాండములో కన్పించుటచేత ద్వితియోపదేశకాండము నిబంధన గ్రంథము అని పిలువబడుచున్నది.

**ద్వితియో 5:1-21 చదువుడి. ఇక్కడ వివరించబడిన విషయము ద్వారా నిబంధన (బెరిట్) అనే ఈ భావము ద్వితియోపదేశకాండమునకు ప్రధానమైన అంశమని ఎట్లు తెలుసుకొనగలము?**

ఇశ్రాయేలు జనాంగము ఐగుప్తు దేశమును విడిచిపెట్టి ఎంతో కాలము జరగకముందే దేవుడు సీనాయి యొద్ద వారితో ఒక నిబంధనను చేసుకొనెను. అప్పటికి వారు వాగ్ధాన భూమిలోనికి ప్రవేశించలేదు. అటు తరువాత వాగ్దాన భూమిలో ప్రవేశించకుండా నలభై సంవత్సరాలు చుట్టు దారిని తిరుగుచూ ఉండగా మోషే ద్వారా దేవుడు నిబంధన వాగ్దానములో భాగము (ఆది 12:7; నిర్గమ 12:25) పది ఆజ్ఞలను యిస్తూ నిబంధన విధులను మరొకసారి గుర్తు చేయుట ద్వారా వాటి ప్రాధాన్యతను గూర్చి తెలియపర్చడం జరిగింది.

అవును. దేవుడు వారితో చేసిన నిబంధన వాగ్దానములను నెరవేర్చబోవుచున్నాడు కాబట్టి నిబంధనలో భాగముగా ప్రజలు నెరవేర్చవలసిన విధులను గూర్చి ఆయన ప్రకటించెను. "మరియు మీరు చేయవలెనని ఆయన విధించిన నిబంధనను అనగా పది ఆజ్ఞలను మీకు

తెలియజేసి రెండు రాతి పలకల మీద వాటిని వ్రాసెను” (ద్వితి 4:13). ఆయన సీనాయి యొద్ద నిబంధన చేసెను. ఇప్పుడు అనేక శతాబ్దముల పూర్వము వారి తండ్రులతో వాగ్దాన భూమి నిమిత్తమై చేసిన వాగ్దానమును వారు వాగ్దాన భూమిలో ప్రవేశించకముందు మరల మోయాబు ప్రాంతములో మరొకసారి నిత్యనిబంధనను చేసుకొనెను.

“ఈ భూమికి పునాదులు వేయకపూర్వమే ఒకవేళ మానవుడు సాతాను వలన శోధింపబడి పాపములో పడిపోయిన యెడల వారిని విమోచించుటకు తండ్రి మరియు కుమారుడు ఐక్యముగ ఒక నిబంధన చేసుకొనిరి. దాని ప్రకారము మానవజాతికి క్రీస్తు హామీగా నిలువబడుటకు ఒక పవిత్రమైన ఒప్పందమునకు సూచనగా వారి హస్తములతో హత్తుకొనిరి” –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 834.

ద్వితియో 5:3 చదువుడి. ఈ వాక్యమును మనమెట్లు అర్థము చేసుకొనగలము?

**మోషే వారితో ఏమి చెప్పెను? దేవుడు ఆశ్చర్యకరమైన నిబంధన వాగ్దానములను అప్పటికే మరణించిన వారి తండ్రులతో చేసుకొనెను. అవే వాగ్దానములను ఇప్పుడు వారి బిడ్డలతో చేసుకొనుచున్నాడు. గతించిన తరము వారు చేసిన పొరపాట్లను వీరు చేయకుండా వారి తల్లిదండ్రులకు చేసిన వాగ్దానములు మరియు వారు అనుసరించవలసిన విధులను ఇప్పుడు వీరికి వర్తిస్తాయని మోషే వారికి జ్ఞాపకము చేయుచున్నాడు.**

**బుధవారం** **అక్టోబరు 13**

## దేవుని యొక్క ప్రత్యేక జనాంగము

ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచారము చేసిన ఆ పురాతన ప్రపంచము యొక్క పరిస్థితులను నేడు మనము గ్రహించుట కష్టమైన విషయమే. నేడు శిథిలాలుగా మిగిలియున్న పెద్ద పెద్ద సామ్రాజ్యములు అవతరించినవి మరియు గతించిపోగా ఇశ్రాయేలు ఉనికిలో ఉన్న అదే ప్రాంతములో విగ్రహారాధన జరిపిన చిన్న దేశములను గూర్చి మనము ఏమి తెలుసుకొనగలము?

అటువంటి దేశములను గూర్చి పూర్తి సమాచారము లేకపోయినను వారు ఎక్కువగా విగ్రహారాధన చేయుచు, అనేక దేవతలను నమ్మి మతము కలిగియుండి, విగ్రహాలకు వారి పిల్లలను సహితము బలి అర్పించే హేయమైన ఆచారాలు కలిగియుండెడి వారనే ఒక విషయము మాత్రము మనకు తెలుసు. ఏదో ఒక దేవత పేరును ఒక మతాచారముగా వారి సొంత పిల్లలను బలి అర్పించే దుర్మార్గపు సంస్కృతిని గూర్చి ఊహించండి.

అట్టి చరిత్ర కలిగిన పురాతన కాలములో ఇశ్రాయేలు దేశము చుట్టూ ఉన్న దేశములు అనుసరించుచున్న విగ్రహారాధనను దేవుని ప్రజలముగా పిలువబడుచున్న ఇశ్రాయేలీయులు అనుసరించకూడదని ప్రభువు అనేకమార్లు హెచ్చరించుటలో ఆశ్చర్యపడనవసరములేదు.

"నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించిన తరువాత ఆ జనముల హేయ కృత్యములను నీవు చేయనేర్చుకొనకూడదు" (ద్వితి 18:9).

ఒక ప్రత్యేకమైన లక్ష్యముతో దేవుడు ఇశ్రాయేలు దేశమును పిలిచెను. ఇశ్రాయేలీయులతో దేవుడు ఒక నిబంధన చేసుకొని, వారిని ఒక ప్రత్యేక జనముగా ఏర్పరచి, భూమ్యాకాశములను సృజించిన ఏకైక దేవునికి ఈ లోకములో సాక్ష్యమిచ్చే జనముగా ఉండాలని కోరియున్నాడు.

**ద్వితి 26:16-19 చదువుడి. ఈ వాక్యములలో దేవునికిని మరియు ఇశ్రాయేలు జనాంగమునకు మధ్య ఏర్పడిన నిబంధన బాంధవ్యమును గూర్చి ఏవిషయాలు పొందుపర్చబడినవి. వారు చేసిన నిబంధనకు కట్టుబడియున్నారనే విషయాన్ని వారి విశ్వాసము ద్వారా ఎట్లు నిరూపించవలసియున్నారు? వారి అనుభవమునుండి ఎట్టి పాఠములను నేర్చుకొనవలసియున్నాము?**

"ఈ దినమున" అనగా నేడే ఇప్పుడే అనే భావమునిచ్చే ఆసక్తికరమైన మాటలతో మోషే ఈ నాలుగు వాక్యాలను ఆరంభించాడు. 17వ వచనములో మీరు ఈవిషయాలను నెరవేర్చవలసియున్నదని దేవుడు మిమ్మును ఆజ్ఞాపించుచున్నాడని వివరించెను. అనగా ఈ క్షణమే వారు విశ్వాసముతో కూడిన, పరిశుద్ధమైన ఒక ప్రత్యేక జనాంగముగాను, నిబంధన దేశముగా ఉనికిలో ఉండుటకు గల నిజమైన కారణమును వివరించుచున్నాడు. ఒక విధముగా వారు 'నేటి సత్యమును' కలిగియుండుటయే గాక యేసే సత్యము అనే విషయాన్ని వారి విశ్వాసము ద్వారా చూపించవలసియున్నారు (యోహా 14:6).

**దేవునికి మరియు ఆయన నిబంధనకు నేడు మనము బద్దులమైయున్నాము అనుటకు "ఈ దినమున" అనే భావము ఎందుకు సహాయపడుతుంది?**

గురువారం అక్టోబరు 14

## ఇతర రూపములు

దేవునికి మరియు ఇశ్రాయేలీయులకును మధ్య జరిగిన నిబంధన మరియు ఈ లోక సంబంధమైన కొన్ని రాజ్యముల మధ్య జరిగిన నిబంధన ఒప్పందములకు మధ్య ఉన్న పోలికలను గూర్చి బైబిలు పండితులు ఎంతో కాలము క్రితమే గుర్తించారు. వాటి మధ్యన సమాంతరముగా ఉన్న కొన్ని విషయాలనుబట్టి ఆశ్చర్యపడవలసిన పనిలేదు. దేవుడు తన ప్రజలతో వారికి అర్థమయ్యే రీతిలో వారి మధ్యనే పనిచేయుచున్నాడు.

అదే సమయములో నిబంధన అనగా రెండు సమాజముల మధ్య లేక ఇరువురు వ్యక్తుల మధ్య అనుసరించదగిన నియమాలు మరియు అనుబంధాలకు సంబంధించిన

విషయాలు అందులో పొందపర్చబడి ఉంటాయి. దేవుడు తన ప్రజలకు కొన్ని చట్టాలను యిచ్చి యున్నప్పటికి వారి మధ్య ఉండవలసిన బాంధవ్యములను అవి అంతగా వివరించవు. అందువలన ఈ విషయములో మనకు సరియైన అవగాహన కలుగు నిమిత్తము ద్వితియోపదేశ కాండములో దేవునికిని మరియు తన ప్రజలకు మధ్య ఉండవలసిన బాంధవ్యములను వివరించుటకు కొన్ని గురుతులు వాడబడెను. అవి కొంత అదనపు సమాచారమును అందిస్తాయి.

**ద్వితి 8:5; 14:1 మరియు ద్వితి 32:5, 18-20 చదువుడి. ఇక్కడ ఎటువంటి రూపములు వాడబడెను. మరియు దేవుడు తన ప్రజలతో కలిగి ఉండాలని కోరిన బాంధవ్యములను ఇవి ఎట్లు బయలుపర్చుచున్నవి?**

**ద్వితి 4:20; ద్వితి 32:9 చదువుడి. దేవుడు తన ప్రజలతో కలిగియుండాలని కోరిన బాంధవ్యములను గూర్చి ఇవి ఏమి బయలుపర్చుచున్నవి?**

ఇక్కడ వాడబడిన ప్రతి రూపములోను ప్రేమ ద్వారా బలముగా బంధింపబడే కుటుంబము అనే భావము కనిపించుచున్నది. దేవుడు తన ప్రజలతో ఎల్లప్పుడు ఇటువంటి బాంధవ్యమును కలిగియుండాలని కోరుకొనుచున్నాడు. సిలువ యొద్ద చాలా సిగ్గుకరముగా ఆ ప్రజలు యేసును తిరస్కరించినప్పటికి ఆయన పునరుత్థానుడైన తరువాత క్రీస్తు తన శిష్యులనుద్దేశించి "నా సహోదరులు" అని సంభోదించెను. మరియు ఈ విధముగా మాట్లాడెను. (మత్త 28:10) ఆ పలకరింపుతో వారు దానికి యోగ్యులు కాకపోయినను, ఆయన ప్రేమ మరియు కృప కనిపించుచున్నది. మానవ జాతితో అటువంటి బాంధవ్యమునే దేవుడు ఎల్లప్పుడు కోరుకొనుచున్నాడు?

**దేవునితో నీకు ఎటువంటి బాంధవ్యముంది? ఆయనను ప్రేమించి ఆ బాంధవ్యము లోతుగా ఎదుగునట్లు నీవేమి చేయగలవు? దేవుని ఆజ్ఞలకు విధేయులై యుండాలనే భావము ఆయనకు విరోధము కాదు గాని, అది బాంధవ్యమును పెంచుటకు దోహదపడుతుందని ఎట్లు అర్థము చేసుకొనగలవు?**

**శుక్రవారం** **అక్టోబరు 15**

## అదనపు అధ్యయనము

"ఆత్మీయ దాస్యమువలన మన స్వంత శక్తితో ధర్మశాస్త్రమును గైకొని జీవించడానికి మనమవలంబించే మతమును చట్టరీత్యా గైకొనాలని ప్రయత్నము చేస్తూ ఉంటాము. అయితే క్రీస్తు యేసునందున్న విశ్వాసమును బట్టి అబ్రహాముతో దేవుడు చేసిన నిబంధన క్రిందకు మనము కూడా చేర్చబడే అవకాశము అనుగ్రహించబడెను. ఏ సువార్త అతనికి బోధించుట ద్వారా అబ్రహాముకు నిరీక్షణ కలిగెనో, నేడు అదే సువార్త మనకు కూడా

బోధింపబడుచున్నందున ఆ నిరీక్షణలో మనకు కూడా భాగముంటుంది. మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు అబ్రహాము చూచెను" ఎలెన్ జి వైట్, వ్యాఖ్యానము, ఎస్‌డిఎ బైబిలు కామెంటరీ సంపుటి 6, పుట 1077.

"ఈ భూమికి పునాది వేయకముందే ఒకవేళ సాతాను యొక్క శోధన వలన మానవుడు పాపములోపడిపోయిన యెడల వారిని విమోచించుటకు తండ్రి కుమారులు కలిసి ఒక ఒప్పందమును చేసుకొనిరి. మానవ జాతికి హామీగా ఉండుటకు పరిశుద్ధ ఒప్పందము ద్వారా క్రీస్తు వాగ్దానము చేయబడెను. ఆ వాగ్దానమును క్రీస్తు సిలువ మీద "ఇది సమాప్తమాయెను" అని బిగ్గరగా కేకవేసి తన తండ్రికి అప్పగించుకొనుట ద్వారా నెరవేర్చెను. ఇప్పుడు నీ న్యాయము సంతృప్తి చెందిన యెడల నీవు నాకు అనుగ్రహించిన వారిని నేనుండు స్థలములో వారును ఉండు లాగున అనుమతించుము" (యోహా 19:30; 17:24). ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 834.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఈ లోకమునకు పునాదులు వేయక మునుపే తండ్రి మరియు కుమారుడు కలిసి 'ఒక నిబంధన చేసుకొనిరి' అనే తలంపును గూర్చి ధ్యానించుడి. అది మనకు ఎందుకంత ప్రోత్సాహకరముగా ఉన్నది? దేవుని రాజ్యములోనికి మనము రక్షింపబడాలని ఆయన ఎంతగా కోరుకొనుచున్నాడో దీనిని బట్టి ఏవిధముగా అర్థము చేసుకొనగలము?
2. తన కాలములో పురాతన ఇశ్రాయేలు నిర్వహించిన బాధ్యతను, నేడు మన కాలములో ఎట్లు నిర్వహించగలము? వారు చేసిన పొరపాట్లను మనము చేయకుండా ఏవిధముగా నేర్చుకొనగలము?
3. సువార్త మరియు సువార్త యొక్క వాగ్దానములు ఎందువలన నూతన నిబంధనలో ముఖ్య భాగమైయున్నవి? ధర్మశాస్త్రము మరియు ధర్మశాస్త్రమునకు విధేయత అనే విషయాలు నూతననిబంధనలో కొట్టి వేయబడలేదని నిరూపించుటకు నూతన నిబంధనలో ఏ వాక్యాలు నీవు కనుగొనగలవు? ఇతర క్రైస్తవులు అవి కొట్టివేయబడినవి అని బోధించుచున్నారు. పది ఆజ్ఞలను సువార్త నెరవేర్చియున్నందున వాటిని మనము ఇపుడు గైకొననవసరములేదని ఇతర క్రైస్తవులు ఎందుకు బోధించుచున్నారు?

❄❄❄